
# ప్రజాజ్యోతి
## నిజామాబాద్ కామారెడ్డి
గురువారం । 30 । అక్టోబరు । 2025 పేజీలు 4


**రక్తదానం మరొకరికి ప్రాణదానం**

2



# ఎడతెరిపిలేని వర్షం.. రైతన్నకు కష్టం



**అన్నదాతలకు ఆగం చేసిన వర్షం..**

**కొనుగోలు కేంద్రాల వద్ద తడిసిన ధాన్యం**

**–పలు చోట్ల నేలకొరిగిన వరి పైరు**

4



# ఆయిల్ పామ్‌పై అవగాహన కల్పించాలి



**జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్**

2



# నిందితుడికి యావజ్జీవం

3



## రక్తదానం మరొకరికి ప్రాణదానం

### ఎల్లారెడ్డి సీఐ రాజారెడ్డి

ఎల్లారెడ్డి, అక్టోబరు 29 (ప్రజా జ్యోతి) : రక్తదానంతో ఆపదలో ఉన్న వారికి ప్రాణదాతలు అవుతామని ఎల్లారెడ్డి సీఐ రాజారెడ్డి అన్నారు. పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా బుధవారం ఎల్లారెడ్డి డివిజన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ముత్యపు రాఘువుల ఫంక్షన్ హాల్ లో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి సీఐ రాజారెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పోలీసులు, ప్రజా ప్రతినిధులు, యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సీఐ రాజారెడ్డి మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం పోలీసులు ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలకు గుర్తుగా అమరవీరుల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి రెండు సెకన్లకు ఎవరికో ఒకరికి అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరం ఉంటుందని, అది సకాలంలో అందకపోవడంతో ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని గుర్తు చేశారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందురావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు ఎల్లారెడ్డి డివిజన్ జనరల్ సెక్రెటరీ జ్యోషి శ్రీధర్, మండల ప్రధాన కార్యదర్శి జనార్ధన్ రెడ్డి, ఎల్లారెడ్డి ఎస్ఐ బొజ్జ మహేష్, నాగిరెడ్డిపేట ఎస్సై భార్గవ్ గాడ్, గాంధారి ఎస్సై ఆంజనేయులు, లింగంపేట్ ఎస్ ఐ ప్రదీప్ కుమార్, రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## గ్రామ సంఘాలను బలోపేతం చేయాలి

సదాశివనగర్ అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి)

మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ సంఘాలను బలోపేతం చేయాలని ఏపీఎం ప్రసాద్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల సమైక్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో కొత్త సంఘాలు ఏర్పాటు చేయడంతో పాటు వృద్ధుల సంఘాలు, దివ్యాంగుల సంఘాలు ఏర్పాటు చేయడంలో ప్రధాన పాత్ర వహించాలని సూచించారు. గ్రామ సంఘాల సభ్యులు బ్యాంకులో నుంచి తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించేలా చూడాలన్నారు. సకాలంలో రుణాలు చెల్లించి 100% రికవరీ అయ్యేటట్లు చూడాలన్నారు. వరి కొనుగోలు కేంద్ర నిర్వహణ బాధ్యతలు చేపట్టడంతో వ్యాపార అభివృద్ధి జరుగుతుందన్నారు. గ్రామ సంఘాలు ఆర్థిక అభివృద్ధిని సాధించడానికి అవకాశం ఉంటుంది అన్నారు. ఇందిర మా గృహాలు కట్టుకునే లబ్ధిదారులు గ్రామ సంఘాల నుంచి రుణం పొంది సదుపాయం కల్పించినట్లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు బాలం బాయ్, సీసీలు ఆంజనేయులు, గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆలయ ప్రాంగణంలో గోపాష్టమి

రామారెడ్డి అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని కాలభైరవ స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న ఆవులను పూజించడం జరిగింది.గోపాష్టమి సందర్భంగా విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ మాతృ శక్తి దుర్గా వాహిని ప్రఖండ రామారెడ్డి ఆధ్వర్యంలో గోవులకు పూజ చేయడం జరిగింది.



# ఆయిల్ పామ్‌పై అవగాహన కల్పించాలి

### కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 29. (ప్రజాజ్యోతి) ఉద్యాన , పట్టుపరిశ్రమ శాఖ హిందూస్తాన్ యూనిలివర్ ప్రైవేట్ సంస్థ ఆధ్వర్యం లో వ్యవసాయ ,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యదర్శులకు ఆయిల్ పామ్ సాగు పై అవగాహన సదస్సు ను బుధవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏపీసి ఆదేశాల మేరకు ప్రతి వ్యవసాయ ప్రాథమిక సంఘానికి 100 ఎకరాల ఆయిల్ పామ్ సాగు లక్ష్యం ఇవ్వడం జరిగిందని, ఆయిల్ పామ్ పంట సాగు, నాటడం, చీడపీడల నివారణ చర్యలు, మార్కెటింగ్ గురించి ప్రతీ ఒక్క అంశం పై అవగాహన కలిగి ఉండాలని, నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని అన్నారు. ఆయిల్ పామ్ సాగు రైతులకు దీర్ఘకాలిక ఆదాయ వనరుగా మారుతుందని,దీనిని శాస్త్రీయ పద్ధతుల్లో చేపట్టాలని సూచించారు. అలాగే, ఈ రంగంలో ప్రభుత్వం, సహకార సంఘాలు పరస్పర సమన్వయంతో పని చేయాలని సూచించారు ఈ కార్యక్రమం లో ఆయిల్ పామ్ పంట యొక్క ఆర్థిక ప్రాధాన్యత, సాగు పద్ధతులు, నీటి వినియోగం, వాతావరణ అనుకూలత, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, మార్కెట్ అవకాశాల పై సంబంధిత అధికారులు విశదీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి జ్యోతి, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ మోహన్ రెడ్డి, జిల్లా కోపరేటివ్ అధికారి రామ్మోహన్, పిఏసిఎస్ కార్యదర్శులు, వ్యవసాయ మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యాన, ఉద్యాన విస్తరణ అధికారులు, ఆయిల్ పామ్ ప్రతినిధులు, డ్రిప్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## 31 న ఐక్యతా యాత్ర

కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 29. (ప్రజాజ్యోతి)

ఈ నెల అక్టోబర్ 31 న భారత మాజీ హోం మంత్రి, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా కామారెడ్డి పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో ఐక్యత యాత్ర (యూనిటీ ర్యాలీ) నిర్వహించనున్నట్టు బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు ప్రకటనలో తెలియజేశారు. స్వతంత్రం అనంతరం తెలంగాణ తో పాటు అనేక సంస్థానాలను భారత దేశంలో విలీనం కావడానికి ఆద్యుడు అయిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా అక్టోబర్ 31 వ తేదీన ఉదయం 7 గంటలకు ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం నుండి జన్మభూమి రోడ్డులోని వల్లభాయ్ పటేల్ విగ్రహం వరకు ఐక్యతా యాత్ర నిర్వహించనున్నట్టు తెలియజేశారు. కావున యువకులు జాతీయవాదులు, బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని తెలియజేశారు.



## నిజాం రజాకార్ల వారసులుగా వ్యవహరిస్తున్నారు

- సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్
- వ్యాకాస జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు

కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 29. (ప్రజాజ్యోతి)

మాచారెడ్డి మండలంలోని అక్కాపూర్ గ్రామంలో గత 50 సంవత్సరాలుగా కబ్జాలో ఉన్న భూములకు వారికే హక్కు పత్రాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కే చంద్రశేఖర్ డిమాండ్ చేశారు అటవీ హక్కుల చట్టం ప్రకారం 2005కు ముందు కబ్జాలో ఎవరైతే ఉన్నారో తెలంగాణ ప్రభుత్వం వారందరికీ హక్కు పత్రాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉందని అయితే ఫారెస్ట్ అధికారులు పంట పొలాలను ధ్వంసం చేస్తూ బోరుబావులను బోరు పంపు సెట్లను పైప్లైన్లను పీకి వేస్తూ అరాచకమైన పద్ధతిలో నిజాం రజాకార్లకు వారసులుగా వ్యవహరిస్తున్నారని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం పోడు రైతుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తుంటే ఫారెస్ట్ అధికారులు పోడు రైతులను ఇబ్బందుల గురి చేస్తూ ఆత్మహత్యలకు పాల్పడే విధంగా ఒత్తిడికి గురి చేస్తున్నారని వారు తీరు మార్చుకోకపోతే ఫారెస్ట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

## ఎల్లారెడ్డి నూతన ఎంపీడీవోని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఎల్లారెడ్డి, అక్టోబర్- 29 (ప్రజా జ్యోతి):

ఎల్లారెడ్డి మండలం నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన తాహెరా బేగంను బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబాతో పాటు పార్టీ నాయకులు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలపై ఎప్పుడు అందుబాటులో ఉండాలని, అర్హులైన వారికీ న్యాయం జరిగే విధంగా చూడాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. కార్యక్రమంలో నాయకులు సాయిబాబా గౌడ్, శంకర్, ఆశమోల్ల సాయిబాబా, సంజీవులు, సంతోష్, భాగేష్, మైపాల్, ప్రకాష్, మహేందర్, బన్సీలాల్, సర్దార్ తదితరులు పాల్గొన్నారు.



# నిందితునికి యావజ్జీవ కారాగార శిక్ష

## 30,000 జరిమానా

### – అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర,

కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 29. (ప్రజాజ్యోతి)
మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక వ్యక్తి 8వ తరగతి చదువుతున్న తన కూతురు ఇంటి ప్రక్కన ఉండు వరుసకు నానమ్మ వారి ఇంటిలో నానమ్మ వద్ద కేజీబీవీ స్కూలు నుండి సెలవులకు వచ్చినప్పుడు రాత్రిపూట వెళ్లి పడుకునేది. దసరా సెలవులకు వచ్చిన సందర్భంలో రాత్రి వెళ్లి పడుకున్న సమయంలో ఇంటి ప్రక్కన ఉంటున్న భూక్యా గణేశ్ తండ్రి: కనిరామ్ (వయసు 26 సంవత్సరాలు) మాచరెడ్డి మండలం అను వ్యక్తి తన కూతురిని నిద్రలో నుండి లేపి అరిస్తే చంపేస్తా అని భయపెట్టి బలవంతంగా శారీరక బలత్కారం చేశాడని తర్వాత ఆ విషయం ఎవరికి చెప్పద్దు అని భయపెట్టగా తర్వాత స్కూల్లో కొద్దిరోజుల తర్వాత అనారోగ్యంనికి గురి కావడంతో తన కూతురు భూక్యా గణేశ్ శారీరక బలత్కారం చేసిన విషయం తెలిపిందని కావున తేదీ 13.01.2018 నాడు అతనిపై చట్ట ప్రకారం చర్య తీసుకోవాలని మాచారెడ్డి పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించడం జరిగింది.ఇట్టి కేసులో బాధితురాలితో సహా వారి ఇంటివారిని, చుట్టుపక్కల వారిని విచారించి నేరస్తుడగు భూక్యా గణేశ్ తండ్రి: కనిరామ్, (వయసు 26 సంవత్సరాలు) ను అరెస్టు చేసినారు. అన్ని రకాల సాక్షాదారాలు అన్నింటిని సేకరించి పోక్సో చట్టం కింద కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. కేసు పూర్వాపరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికను పరిశీలించి కేసు రుజువు కావడం జరిగినదని జిల్లా న్యాయమూర్తి సిహెచ్. విఆర్ఆర్ వర ప్రసాద్ ని%శీ%దితునికి జీవిత ఖైదు శిక్ష, □30,000 జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగినది. ఈ కేసును సరియగు పద్ధతిలో విచారణ చేసిన అప్పటి కామారెడ్డి డిఎస్పి టి. లక్ష్మీనారాయణ, మాచారెడ్డి ఎస్ హెచ్ ఓ యం. కృష్ణ మూర్తి. పోలీసు తరపున వాదనలు వినిపించిన అదనపు ప్రాసిక్యూటర్ శేషు, కోర్టు లో సాక్షులను ప్రవేశపెట్టిన ప్రస్తుత ఏఎస్పి బి. చైతన్య రెడ్డి, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామన్, ఎస్ హెచ్ ఓ అనిల్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్ఐ రామేశ్వర్ రెడ్డి, కోర్ట్ కానిస్టేబుల్లు వి. జానకి రామ్, సిహెచ్.హరిప్రసాద్, ప్రకాష్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.



## జాతీయ బీసీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

గాంధారి, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి)
గాంధారి మండల జాతీయ బీసీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలు బుధవారం రోజు సర్వసభ్య సమావేశంలో ఘనంగా నిర్వహించరు. ఈ సమావేశం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతల శంకర్ నేత, జిల్లా మహిళా అధ్యక్షురాలు మంజుల, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాజేందర్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా మండల నూతన కార్యవర్గంగా అధ్యక్షులుగా నేరెల్ల సంతోష్, ఉపాధ్యక్షులుగా చీమలవార్ శ్రీనివాస్, ధోళ్ళు లక్ష్మీ నారాయణ, సరంపల్లి బాలకృష్ణ గౌడ్, జనరల్ సెక్రటరీగా నస్కంటి రవి, తాటిపాముల శివకుమార్, జాయింట్ సెక్రటరీలుగా వంజరి రాకేష్, ఆనంద్ రావు, కోశాధికారిగా సామల రాజులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా ఆకుల రాకేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్ మాట్లాడుతూ, "బీసీలు ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉంది. రాజకీయాల్లో బీసీల సత్తా చాటే సమయం వచ్చింది" అని పిలుపునిచ్చారు.నూతన మండల అధ్యక్షుడు నేరెల్ల సంతోష్ మాట్లాడుతూ, "బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై, మోసాలపై నిరంతర పోరాటం చేస్తాం. గత 76 ఏళ్లుగా బీసీలు మోసపోతూ వస్తున్న వాస్తవాన్ని మార్చే దిశగా కృషి చేస్తాం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గాంధారి టౌన్ అధ్యక్షులు తూర్పు సందీప్, ఉపాధ్యక్షులు తాటిపాముల సత్యం, జనరల్ సెక్రటరీ అరెకటిక మోతిలాల్, యూత్ అధ్యక్షులు సిందే నితిన్, ఉపాధ్యక్షులు పానకంటి నవీన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న నాగిరెడ్డిపేట ఎస్సై

ఎల్లారెడ్డి, అక్టోబర్ -29 (ప్రజా జ్యోతి)
కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట్ ఎస్సై భార్గవ్ గౌడ్ మానవత్వం చాటుకున్నారు. బుధవారం ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి గేట్ వద్ద ద్విచక్ర వాహనదారుడు



ప్రమాదవశాత్తు కింద పడి తలకు తీవ్రమైన రక్తస్రావంతో పడి ఉన్న వ్యక్తిని అదే సమయంలో అటుగా వెళుతున్న నాగిరెడ్డిపేట ఎస్సై భార్గవ్ గౌడ్ గాయపడిన వ్యక్తిని గమనించి హుటాహుటిన పోలీసు వాహనంలోనే ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బుధవారం ఎల్లారెడ్డి పట్టణంలోని పోలీస్ అమరవీరుల దినోత్సవ సందర్భంగా ముత్యపు రాఘవులు ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ముగించుకొని నాగిరెడ్డిపేట్ కు వెళ్తున్న ఎస్సై భార్గవ్ గౌడ్ మానవత విలువలకు ప్రతికగా నిలిచి ఆదర్శంగా నిలిచారని ఆయన చేసిన మానవత చర్యను అభినందిస్తూ ఇలాంటి అధికారులు పోలీసు విభాగానికి గర్వకారణం అంటూ పలువురు ప్రశంసల వర్షం కురిపించారు.



## ఇస్రోజివాడి లో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం

కామారెడ్డి రూరల్ అక్టోబర్ 29 ప్రజా జ్యోతి
కామారెడ్డి మండలం ఇస్రోజివాడి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి కామారెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గూడెం శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుదర్శన్ రావు మండల ఉపాధ్యక్షులు కుమార్ గౌడ్ %ఖాూజూ% వైస్ చైర్మన్ శంకర్ గౌడ్ మాజీ సర్పంచ్ రవితేజ గౌడ్ కడారి చిన్న మల్లేష్ కంచర్ల కిషన్ రాజమల్లు కనకంటి సాయిలు కూకట్ల అశోక్ తిరుపతి దుబ్బాక సంతోష్ చితుకూరి రమేష్ కంటి పోచయ్య దుబ్బాక రాజు చెరుకూరి నవీన్ గ్రామ కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు



## పోడు భూముల సమస్యపై ఎమ్మెల్యే మదన్ మొహన్ కు వినతి

గాంధారి అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి)
గాంధారి మండలం గండివేట్ తండాకు చెందిన గిరిజన గ్రామస్తులు బుధవారం స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావును మర్యాదపూర్వకంగా కలిసి తమ పోడు భూముల సమస్యను వివరించారు. పలు సంవత్సరాలుగా సాగుచేసుకుంటూ వస్తున్న భూములను,పంటల సాగులో ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మాట్లాడుతూ.. గిరిజనుల హక్కులు కాపాడటమే ప్రభుత్వ లక్ష్యమని, సమస్యపై సంబంధిత శాఖాధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, మాజీ ఉప సర్పంచ్, ఏఐబిఎస్ నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## ఫ్లాగ్ డే సందర్భంగా ఆటో యూనియన్ సభ్యుల రక్తదానం

కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 29. (ప్రజాజ్యోతి)
బుధవారం కామారెడ్డి జిల్లా ఎస్పీ ఆఫీస్ లో పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా కామారెడ్డి జిల్లా జాగృతి వివిధ విభాగల అధ్యక్షులు ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కోశాధికారు లు సలహాదారులు ఆటో యూనియన్ సభ్యులు ఇతదితరులు పాల్గొని రక్తదానం చేయడం జరిగింది.మరియు ఆటోల మీద ట్రాఫిక్ నిబంధన లు జరుగుతున్న దాడులను కండిస్తూ జిల్లా ఎస్పీ తో చర్చించడం జరిగింది. దీనికి ఎస్పీ మరియు ట్రాఫిక్ అధికారులు స్పందించి ఓల్డ్ చలాన్ లకు మరియు యూనిఫామ్ వంటి మొదలగు వాటికి పది రోజులు గడువు ఇవ్వడం జరిగింది.ఇందులో భాగంగా కామారెడ్డి జిల్లా బిసి జిల్లా అధ్యక్షులు కుంట రవి,మరియు కామారెడ్డి ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎస్.కె అల్తాఫ్, ప్రధాన కార్యదర్శి వి. సురేందర్ రావ్, ఉపాధ్యక్షులు చెట్కూరి రవి,ఉగ్రవాయి సాయిలు,గడిమిది మహేందర్,కదరి రాజయ్య కోశాధికారి జె. చక్రదర్ రావ్, సలహాదారులు కె. శ్యామయ్య, టి బాలు, బండమిది బాలరాజ్,రాము,సుద్దాల నవీన్, కృష్ణ మూర్తి,కార్యదర్శి శివలింగం,రైటర్ కందుకూరి సంజీవ చారి, ఇతదితరుపాల్గొన్నారు.




## కొనుగోలు కేంద్రం పరిశీలన

కామారెడ్డి రూరల్ అక్టోబర్ 29 ప్రజా జ్యోతి
కామరెడ్డి మండలం ఉగ్రవాయి గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా సేవిల్ సప్లై అధికారి వెంకటేశ్వరరావు పరిశీలించారు అకాల వర్షాల వల్ల రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు క్షేమశాతం పరిశీలించిన తర్వాతే వారి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై మేనేజర్ శ్రీకాంత్ డిటి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు



# ఎడతెరపి లేని వర్షం.. రైతన్నకు కష్టం

**అన్నదాతలకు ఆగం చేసిన వర్షం..**

**–కొనుగోలు కేంద్రాల వద్ద తడిసిన ధాన్యం**

**–పలు చోట్ల నేలకొరిగిన వరి పైరు**

నాగిరెడ్డిపేట్,అక్టోబర్29(ప్రజాజ్యోతి): అకాల వర్షం అన్నధాతల్లో అనునిత్యం ఆందోళన రేకెత్తిస్తోంది. మొంథా తుఫాన్ ప్రభావంతో రైతులను తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ తుపాన్ ప్రభావంతో మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం అర్ధరాత్రి నుంచి వర్షం కురవడంతో ఆయా చోట్ల కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయింది. పలు కొనుగోలు కేంద్రాల్లో వరదకు ఆరబెట్టిన ధాన్యం కొట్టుకుపోయింది. మరికొందరూ ఆరబెట్టుకోవాలని ధాన్యం కొనుగోలు వద్దకు వస్తే.. ధాన్యం ఆరేది ఏమో కానీ తడిసేదే ఎక్కువగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని ఆరబెట్టిన రైతులు ధాన్యం తడవకుండా నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే ఎండిన ధాన్యంలో తేమశాతం (మ్యాచర్ )పెరిగిపోయిందని రైతులు వాపోయారు. కొనుగోలు కేంద్రాల్లో చాలా మంది రైతులు ధాన్యాన్ని ఒకచోట కుప్పగా నేర్పి టాపర్లు కప్పి వెళ్లినప్పటికీ, వర్షం పడడంతో నీళ్లు లోపలికి వెళ్లి వడ్లు తడిసిపోయాయి. కొనుగోలు కేంద్ర నిర్వాహకులు టార్ఫాలిన్లు ఇవ్వడం లేదని రైతుల ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. కొన్ని కొనుగోలు కేంద్రాల్లో తూకాలకు సిద్ధం చేసినా ధాన్యం తడిసిపోవడంతో రైతులుఆవేదన వ్యక్తం చేసారు. మరి కొన్ని చోట్ల అయితే కల్లం పై పోసిన రాశుల కిందకు వర్షపు నీరు చేరిపోయింది. దింతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఎప్పుడూ వర్షం కురుస్తుందోనని భయాందోళనలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. దింతో ప్రభుత్వం స్పందించి తడిసిన ధాన్యాన్ని కూడా వెంటనే కొనుగోలు చేయాలనీ కోరుతున్నారు



## ఘనంగా ధ్వజారోహణం



భీంగల్ అక్టోబర్ 29 ( ప్రజాజ్యోతి ).
ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన లింబాద్రి గుట్ట పై శ్రీ లక్ష్మీ నృసింహుని బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా భాగంగా లింబాద్రిగుట్టపై బుధవారం ధ్వజారోహణం కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణ మండపంలో గరుధ పఠంపై స్వామివారి ఉత్సవ మూర్తుల ఎదుట ప్రత్యేక పూజలు నిర్వహించి యజ్ఞ కార్యక్రమాన్ని చేపట్టారు. శ్రీహరికి అత్యంత ప్రీతిపాత్రమైన మహాపూజ, హెూమాన్ని క్రియారూపంచే నిర్వహించారు. పట్టు వస్త్రంపై హెూమపూజ నిర్వహించి సప్తదశ కలశ స్థాపన, శోడసోపచారముల పద్ధతిచే కలశంలోని జలంతో అభిషేకాలు నిర్వహించి ప్రాణప్రతిష్ఠ గావించారు. చతుర్వి దమైన అన్నాన్ని నైవేద్యంగా గరుడ్మంతుడికి ముద్దలుగా చేసి ధ్వజారోహణం అనంతరం వీటిని అందజేశారు.

## ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే చర్యలు




భీంగల్ ,అక్టోబర్ 29 ( ప్రజాజ్యోతి ).
వీధి వ్యాపారులు ట్రాఫిక్ కు అంతరాయం కలిగేలా వ్యవహరిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై సందీప్, మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్ హెచ్చరించారు. బుధవారం పట్టణంలోని బస్టాండ్ ప్రాంతంలో ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్న పండ్లు అమ్మేవారు మరియు కూరగాయలు అమ్మేవారికి ట్రాఫిక్ గురించి అవగాహన కల్పించారు. తరచుగా బస్టాండ్ ప్రాంతంలో ప్రమాదాలు జరుగుతున్నందున ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే చర్యలు తీసుకుంటామన్నారు . అనంతరం పండ్లు, కూరగాయలు అమ్మేవారిని అనువైన స్థలం లకు మార్చడం జరుగుతుందని తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే చర్యలు తీసుకోబడతాయని వారిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానర్ ఆంజనేయులు. మేనేజర్ నరేందర్ మున్సిపల్ సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధి కొరకు సహకారం

భీంగల్ అక్టోబర్ 29 ప్రజాజ్యోతి
భీంగల్ మండలం పిప్రి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కొరకు దుబాయ్ లొద్ది రామన్న ఆలయ కమిటీ సభ్యులు ముందుకు వచ్చారు. కమిటీ సూచన మేరకు ముందుగా సభ్యులు కొందరు పాఠశాల ను సందర్శించి అవసరాలను గుర్తించారు. స్టూడెంట్స్ అత్యవసరం అయిన తాగునీటి సౌకర్యం కొరకు వాటర్ ప్లాంట్ ఏర్పాటు, వాటర్ ట్యాంక్ తో పాటు పైప్ లైన్ నిర్మాణం చేయించారు. పాఠశాల లో కంప్యూటర్ ల కొరకు ఉన్న వాటిలో చెడి పోయిన బ్యాటరీ ల స్థానంలో కొత్త వాటిని మార్పించారు. తరగతి గదుల కు ఉన్న కిటికీ రెక్కలు మార్పించారు. పాఠశాల అభివృద్ధి కొరకు దాదాపు ఇప్పటికే సుమారు 180000 కమిటీ ఆధ్వర్యంలో ఖర్చు చేశారు. భవిష్యత్తులో పిల్లల కొరకు డెస్క్ బెంచ్ లను కొనుగోలు చేసి స్టూడెంట్స్ కు అందుబాటులో కి తెస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. బుధవారం వాటర్ ప్లాంట్ ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమం లో ఉన్నత, ప్రైమరీ హెడ్ మాస్టర్లు కరుణాకర్, దిలీప్ వీడీసీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు. పాఠశాల అభివృద్ధి కొరకు కృషి చేస్తున్న దుబాయ్ రామన్న కమిటీ సభ్యులకు ప్రధానోపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.




## తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

ఇందల్వాయి, ( ప్రజా జ్యోతి న్యూస్) అక్టోబర్, 29
ఇందల్వాయి మండల కేంద్రంలోని. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో తడిసి ముద్దైన వరి ధాన్యాన్ని ప్రభుత్వ వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు ఆరుంగాలం కష్ట పడి రైతులు పంటలు పండిస్తే, అకాల వర్షాల వల్ల చేతికొచ్చినపంట చేజారి పోతుందని, రైతుల కండ్ల ముందే వరి ధాన్యం తడిసి ముద్దయితే రైతు గుండె బరువెక్కుతుందని అన్నారు. రైతు లేనిదే రాజ్యం లేదంటూ రంకె లేస్తున్న పాలకులకు రైతుల బాధలుపట్టవా అని ఆయన నిలదీశారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేననీ ఆయన అన్నారు. బోయిల్డ్ రైస్ మిల్స్ లను తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తే రైతులు దుఃఖము నుండి దూరం కావడానికి ఆస్కారం ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను పెంచినామనీ ప్రకటిస్తున్నప్పటికీ ఐకెపి, సహకార సంస్థల నిర్లక్ష్యం వల్ల రైతులు బాధ పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లమీద వడ్లు ఆరా బోసుకునే పరిస్థితి దాపురించిందని ఆయన అన్నారు. తడిసిన వరి ధాన్యం నల్లబడి, మొలకలెత్తుతుందని రైతులు వరి ధాన్యాన్ని తక్కువ ధరకు ప్రైవేటు వ్యక్తులకు, దళారులకు అమ్మి నష్టపోతున్నారని, ఆయన తెలిపారు. వరి పంటకు గిట్టుబాటు ధర ఇవ్వడంతోపాటు, వరి ధాన్యాన్ని బోనస్ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించి రైతులకు అండగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అన్నదాతను ఆదుకోని ప్రభుత్వాలు పతనం కాక తప్పదని మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం ఎన్నికల్లో రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని నమ్మించి, రైతుల భూకమతాలను కార్పోరేట్లకు అప్ప జెప్పే కుట్ర చేస్తోందని ఆయన అన్నారు. రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని, వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేశారు. ఇటీవల వానలకు తడిసిన వడ్లను వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు. వ్యవసాయ రంగానికి అనుబంధంగా పరిశ్రమల జిల్లాలో విరివిగా నెలకొల్పి రైతులను ఆదుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా మండల కార్యదర్శి బోశెట్టి మురళి సహాయ కార్యదర్శి మోహన్ గంగాధర్ మల్లేష్ రాములు గణేష్ సంధ్య కిషన్ తదితరులు పాల్గొన్నారు

## అటవీ అధికారుల అనుమతులు తప్పనిసరి

**కలపను తరలిస్తున్న వాహనం సీజ్**



ఇందల్వాయి, అక్టోబర్ 29,( ప్రజా జ్యోతి న్యూస్ ): ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం పరిధిలో గల పట్టా భూములో నుండి అక్రమంగా టేకు కలపను తరలిస్తున్న సంఘటన రామడుగు శివారు ప్రాంతంలో పట్టుకొని వాహనాన్ని సీజ్ చేసినట్లు ఫారెస్ట్ రేంజ్ అధికారి రవి మోహన్ బట్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎలాంటి అనుమతులు లేకుండా పట్టా భూముల నుండి టేకు కలపను తెల్లవారుజామున టాటా సుమో వాహనం నెంబర్ %ఝా 09-ళ% 9580 గల వాహనంలో తరలిస్తున్న వాహనాన్ని నైట్ పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో తెల్లవారు జామున పట్టుకున్నట్లు తెలిపారు. పట్టా భూమి ల నుండి కలపను తరలించాలంటే అటవీశాఖ అనుమతులను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. అటవీ శాఖ చట్టాలను ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుకారం, రాథోడ్, ఎఫ్.స్.ఓ లు అబ్దుల్ అలిబ్, భాస్కర్, ఎఫ్.బి.ఓ లు నవీన్ రాజ్, కాదీర్, ప్రసాద్, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.